విశాలాంధ్ర అనకాపల్లి
పేజి నెం. 6
శుక్రవారం 28, ఫిబ్రవరి 2025

## శివాలయం నిర్మాణానికి రూ.లక్షా నూట పదహార్లు విరాళం

**విశాలాంధ్ర-సబ్బవరం :** మండల కేంద్రంలోని శివాలయం నిర్మాణానికి సబ్బవరం గ్రామానికి చెందిన గెడ్డం కృష్ణ కుమారుడు త్రినాథ్ రూ.1,00,116 (ఒక లక్ష నూట పదహారు రూపాయలు) ఆర్థిక సహాయం గురువారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గెడ్డం త్రినాథ్ కు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బర్ల రమణ, గెడ్డం కృష్ణ, దంగేటి నాని, దంగేటి ప్రకాష్ ,చింతల శ్రీను, గెడ్డం రమణ, గెడ్డం రాజు, ఆలయ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సబ్బవరం సెక్షన్-డి1, డి2 పరిధిలో విద్యుత్ అంతరాయం

**విశాలాంధ్ర-సబ్బవరం :** మండలంలోని సబ్బవరం సెక్షన్-డి-1, సెక్షన్-డి2 సెక్షన్స్ పరిధిలలో 33/11కెవి సబ్బవరం సబ్ స్టేషన్ పరిధి, అంతకాపల్లి సబ్ స్టేషన్ పరిధిలలో పి.ఎం.ఐ వర్క్స్ కారణంగా ఈనెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్. రామకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్బవరం సబ్ స్టేషన్ పరిధిలో గ్రామాలు తవ్వవనిపాలెం, అమృతాపురం, గొల్లలపాలెం, పైడివాడ, ఆసకపల్లి, ఇరువాడ పంచాయతీలలో పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, అలాగే అంతకాపల్లి సబ్‌స్టేషన్స్ పరిధిలోని అంతకాపల్లి ఫీడర్ పరిధిలోని అంతకావల్లి, రావులమ్మపాలెం , టెక్కలిపాలెం, నాయనమ్మపాలెం, రాయపుర అగ్రహారం, అరిపాక, బంగారమ్మపాలెం, అద్దురు, గొట్టివాడ, లగిశెట్టిపాలెం గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగును. కావున ఆయా గ్రామాల పరిదిలో ని ఏపిఈపిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

**చోడవరం :** మండలంలోని వెంకన్నపాలెం 33/11 కె.వి. సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 10.00 నుండి మధ్యాహ్నం 02.00 వరకు విద్యుత్ ఉండదని ఏ.పి.ఈ.పి.డి.సి.ఎల్. ఆపరేషన్ ఇంజనీరు వి.డి.వి.వర్మ తెలిపారు. ఆర్.డబ్ల్యు.ఎస్ 24 వర్క్ లో భాగంగా నాణ్యమైన విద్యుత్ కొరకు సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు జరుపుతున్నా రన్నారు. మండలంలోని వెంకన్నపాలెం, గోవాడ, అంభేరుపురం, గజపతినగరం, గంధవరం, నరసపురం, యమ్.కొత్తపల్లి, ముదుర్తి, జుత్తాడ, సింహాద్రిపురం, రాయపురాజుపేట, శేమునాపల్లి, భోగాపురం గజపతినగరం, వరుకు విద్యుత్ అంతరాయము ఏర్పడుతుందని తెలియజేశారు. కావున ప్రజలు సహకరించవలసిందిగా కోరారు.

**యలమంచిలి :** 33/11 కెవి యలమంచిలి సబ్ స్టేషన్ పరిధిలో గల 11కెవి యలమంచిలి టౌన్ -4 ఫీడెర్ కు సంబంధించి టౌన్ కి కొత్త ఫీడెర్ కొరకు లైన్ నిర్వహణ పనులు (ఆర్.డి.ఎస్.ఎస్) నిమిత్తం శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మిలటరీ కాలనీ, కొత్త పేట, యానాద్రి కాలనీ, స్టేషన్ రోడ్, మైన్ రోడ్, ద్వారకానగర్, నెహ్రూనగర్, ఎర్రవరం, కొత్త ఎర్రవరం, లైన్ కొత్తూరు, సోమన్నపాలెం ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ ఈఈ కె.రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భక్తిశ్రద్ధలతో నూకతాత జాతర

**జాతర హాజరైన హెూం మంత్రి అనిత**

**విశాలాంధ్ర-నక్కపల్లి :** మండలంలో రాజయ్యపేట గ్రామములో పూర్వీకుల నుండి మత్స్యకారుల కులదైవమైన నూక తాత జాతరని మత్స్యకారులు ప్రతి సంవత్సరం శివరాత్రి మరసటి రోజున ఘనంగా నిర్వహిస్తుంటారు. ఈ మేరకు గురువారం జరిగిన నూక తాత జాతరకి అనేక మంది మత్స్యకారులు పాల్గొని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార నాయకులు మండల టీడిపి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గోవాడ సుగర్స్ క్రషింగ్‌పై ఎం.డి, ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి నశించాలి

**- సకాలంలో చెరకు క్రషింగ్ జరిపి రైతులకు న్యాయం చేయాలి**
**- ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్**

**విశాలాంధ్ర-చోడవరం :** సహకార చక్కెర కర్మాగారం (గోవాడ)లో చెరకు క్రషింగ్‌పై ఎండీ, ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరి నశించాలని, సకాలంలో క్రషింగ్ జరిపి సభ్యులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. గోవాడ సుగర్స్ లో చెరకు రైతులపై యాజమాన్యం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఫ్యాక్టరీ గేటు వద్ద సభ్య రైతులతో కలిసి భారీ ఆందోళనకు దిగారు. రైతు సంఘం నేత రెడ్డిపల్లి మీడియాతో మాట్లాడుతూ 2024 - 25 క్రషింగ్ సీజన్లో లక్ష టన్నులకు పైగా చెరకు గానుగాడి సభ్య రైతులకు, కార్మికులకు చెల్లింపులు సకాలంలో చేస్తామని నమ్మబలికిన ఫ్యాక్టరీ ఎం.డి, స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్య వైఖరితో చెరకు రైతులు రోడ్డెక్కాల్సి వచ్చింది అన్నారు. సకాలంలో చెరకు క్రషింగ్ జరపకపోతే రైతుకు, ఫ్యాక్టరీకు నష్టం వస్తుందని తెలిపారు. ఎం.డి, యాజమాన్యం నిర్లక్ష్య వైఖరితో క్రషింగ్ కు బెగాస్ లేకపోవడం, బాయిలర్లు నిలుపుదలతో రోజులు తరబడి చెరకు క్రషింగ్ నలిపివేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఈ ఏడాది క్రషింగ్ సీజన్లో 50 సార్లు పైగా క్రషింగ్ నిలిపివేసి రైతులను కార్మికులను పలు ఇబ్బందులకు గురి చేస్తూ ఎండి, ఎమ్మెల్యేలు పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. రైతులు తెచ్చిన చెరుకును క్రషింగ్ కోసం రోజులు తరబడి ఫ్యాక్టరీ వద్ద వేచి ఉండడంతో రైతులు పశువులు తిండి, దానా, నీరు లేక విలవిలలాడుతున్నారన్నారు. చెరుకు, వరి తదితర పంటలు పండిస్తున్న రైతాంగం అధిక శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. గతంలో ఏటికొప్పాక తాండవ ఫ్యాక్టరీలను మూసివేసిన ఎం.డి వి. సన్యాసినాయుడు ఘనత మరో మారు గోవాడ సుగర్స్ పై పడిందా అని ప్రశ్నించారు. ఫ్యాక్టరీని క్రషింగ్ సకాలంలో జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, అనుకున్న లక్ష్యం మేరకు చెరకు క్రషింగ్ చేయాలని సకాలంలో క్రషింగ్ జరిపించాలని పలుమార్లు యాజమాన్యాలు నిలదీసిన్నట్లు తెలిపారు.

ఫ్యాక్టరీని ప్రైవేట్ పరం చేయాలనే ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కయి, చిన్నచిన్న కారణంతో ప్రతిసారి ఫ్యాక్టరీలో క్రషింగ్

నిలుపుదల చేస్తున్నారన్నారు. రోజులు తరబడి క్రషింగ్ ఆగిపోవడంతో రైతులు, ఎద్దులు నీరు గడ్డి, తిండి లేక ఇబ్బంది పడుతున్నను, ఎండి యజమాన్యం పట్టించుకునే పరిస్థితి లేక ఆవేదన చెందిన రైతులు చెరుకు బండ్లు తో రోడ్డుపై నిరసన తెలియజేయడం జరిగిందని తెలియజేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే తగిన చర్యలు చేపట్టి, ఫ్యాక్టరీలో క్రషింగ్ ఆగకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రస్సింగ్ చేయిస్తానన్న హామీతో నిరసన విరమింప చేసారు. లేని పక్షంలో షుగర్ ఫ్యాక్టరీ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ముట్టడి చేసి షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి కి తగిన గుణపాఠం చెప్పాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు.

## సముద్రంలో కొట్టుకుపోయిన వ్యక్తిని కాపాడిన మెరైన్ పోలీసులు

**విశాలాంధ్ర-పాయకరావుపేట :** మండలంలోని పెంటకోట సముద్రతీరంలో సముద్రంలో కొట్టుకుపోతున్న వ్యక్తిని మెరైన్ పోలీసులు కాపాడి ఒడ్డుకు చేర్చారు. నక్కపల్లి మండలం, డిఎల్ పురం గ్రామానికి చెందిన గింజాల రాజు పెంటకోట సముద్రతీరంలో పుణ్య స్థానాలు ఆచరిస్తుండగా ప్రమాదవశాత్తు సముద్రంలో కొట్టుకుపోతుండగా అక్కడే ఉన్న మెరైన్ సిబ్బంది రాజును కాపాడి ఒడ్డుకు చేర్చారు. మెరైన్ సిబ్బంది వర్మ, పిక్కి అప్పల రాజు, ఓసిపిల్లి శివ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14వ తేదీన ఉత్తరాంధ్ర పాడి పశువుల పాల పోటీలు

**విశాలాంధ్ర-చీడికాడ :** పశు సంవర్ధక శాఖ బొవైన్ మిల్క్ ప్రొడ్యూసర్స్ కంపెనీ వారి ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా తోటపాలెంలో మార్చి 14న నిర్వహించు నిర్వహించు ఉత్తరాంధ్ర పాడి పశువుల పాల పోటీలలో పాడి రైతులు అధిక పాల దిగుబడినిచ్చే పశువులను తరలించాలని పాడేరు డివిజన్ ఉప సంచాలకులు సిహెచ్ నరసింహులు అన్నారు. మండలంలోని వింటిపాలెం జి కొత్తపల్లి అడవి అగ్రహారం గ్రామాలలో పర్యటించి అధిక పాల దిగుబడినిచ్చే పశువులను గుర్తించి పోటీలలో పాల్గొనేల రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు పోటీలో పాల్గొనదలచిన పాడి రైతులు 14 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు పోటీలకు హాజరవ్వాలన్నారు పాడి రైతులు తమ వద్ద ఉన్న రోజుకు 20 లీటర్లు పాలిచ్చే హెచ్ ఎఫ్ ఆవులు 16 లీటర్లు పాలిచ్చే జెర్సీ 2 లీటర్లు పాలు ఇచ్చే ఒంగోలు 8 లీటర్లు పాలిచ్చే గేదెలను పాల పోటీలకు తీసుకురావచ్చని తెలియజేశారు. పోటీలో పాల్గొనే ప్రతి పశువునకు రోజుకు 30 కేజీల పచ్చగడ్డి 8 కేజీల ఎండు గడ్డి 50 కేజీల దాణా కేజీ మినరల్ మిక్షర్ స్టీల్ పాల కేన్ 50 లీటర్ల ప్లాస్టిక్ నీటి తొట్టి అందచేస్తామన్నారు పోటీలో పాల్గొనే రైతులకు ఉచిత వసతి బోజన సదుపాయం పశువును తీసుకెళ్లేందుకు రవాణా ఛార్జీలు అందచేస్తామని తెలియజేశారు. జెర్సీ హెచ్ ఎఫ్ ముర్రా ఒంగోలు దేశీయ జాతులు గిర్ సాహివాల్ తదితరు ఆరు విభాగాల్లో మొదటి బహుమతి 5వేలు రెండవ బహుమతి 4వేలు మూడవ బహుమతి 3వేలు

అందచేస్తామన్నారు ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు చిట్టి నాయుడుపశు వైద్యులు గాయత్రి దేవి గణేష్ పశుసంవర్ధక సహాయకులు రాజేష్, గంగునాయుడు, మాధవి, పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్

**జిల్లా వ్యాప్తంగా 96.19 శాతం పోలింగ్**

**విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ప్రతి మండలానికి ఒక పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 2885 మంది పట్టభద్రుల ఓటర్లు ఉండగా 2775 తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నుండి జిల్లా లో జరుగుతున్న పోలింగు సరళిని వెబ్ కాస్టింగు ద్వారా జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ పరిశీలించారు.అనకాపల్లి, జీవీఎంసీ పరిధిలోని ఉడ్‌పేట స్కూల్లో ఉన్న 105వ పోలింగ్ కేంద్రాన్ని, కసింకోట బజారు వీధిలో గల ఎంపీపీ స్కూల్లో ఏర్పాటుచేసిన 104వ పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ తుహిన్ సిన్హా సందర్శించారు. అక్కడ తీసుకుంటున్న భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందితో మాట్లాడారు. అలాగే, స్థానిక పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఇదిలా ఉండగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా వారి మద్దతుదారులు హడావుడి ఎక్కువగా కనిపించింది. జిల్లా వ్యాప్తంగా మండలాలవారీగా నమోదైన పోలింగ్ వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి-95.36శాతం, దేవరాపల్లి-98.41, చీడీకాడ-శత శాతం, వి.మాడుగుల-96.36శాతం, గొలుగొండ-95.12 శాతం, రోలుగుంట-శత శాతం, రావికమతం 98.08శాతం, బుచ్చయ్యపేట-97.06 శాతం, చోడవరం-96.73శాతం, కే.కోటపాడు-95.33 శాతం, నర్సీపట్నం-95.20 శాతం, నాతవరం-97.18 శాతం, కోటవురట్ల-96.30 శాతం, మాకవారిపాలెం-శత శాతం, ఎలమంచిలి-93.30 శాతం, నక్కపల్లి-98.08 శాతం, పాయకరావుపేట-95.29 శాతం, మునగపాక-91.11 శాతం, అచ్చుతాపురం-97.26శాతం, కసింకోట-98.81 శాతం, ఎస్.రాయవరం-శతశాతం, పరవాడ-95.24 శాతం, సబ్బవరం-98.94 శాతం, రాంబిల్లి-96.15 శాతం నమోదైనట్లుగా అధికారులు వెల్లడించారు.

**యస్.రాయవరం :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని ధర్మవరం అగ్రహారం మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రంకు ఉదయం నుంచి ఓటు హక్కు ఉన్న ఉపాధ్యాయులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 81 ఓట్లు ఉండగా 81మంది ఓటు వేసినట్లు ఎన్నికల అధికారి జయంతి తెలిపారు. ఎన్నికల ఏర్పాట్లు తహసిల్దార్ జి.రమేష్‌బాబు పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్.రాయవరం ఎస్సై ఏ.విభూషణ రావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తును సీఐ ఎల్.రామకృష్ణ పరిశీలించారు.

**ఓటింగ్ సరళిపై హెూంమంత్రి అనిత ఆరా :** ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ తరుపున పోటీ చేసిన పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీలు మద్దతు పలకడంతో అందులో భాగంగా రాష్ట్ర హెూంమంత్రి అనిత ధర్మవరం గ్రామంలోని పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు

ఏపీటీఎఫ్, కూటమి పార్టీలు ఏర్పాటు చేసిన శిబిరం వద్దకు వచ్చి ఉపాధ్యాయులు స్థానిక నాయకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపిటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కర్రీ ధర్మారావు, ఎస్ టి యు మండల శాఖ అధ్యక్షుడు తేటకాయల భాస్కరరావు ,మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం ,టిడిపి సీనియర్ నాయకులు ఎస్.వెంకటరాజు, తుమ్మపాల నాగేశ్వర రావు, యేజర్ల నవీన్‌రాజు, గుర్రం రామకృష్ణ ,కందుల వెంకటేశ్వరరావు, పల్లెల బుజ్జి, అల్లు నరసింహమూర్తి, కలిగట్ల మాణిక్యం, మండల తెలుగు యువత అధ్యక్షుడు సుంకర శ్రీను, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పప్పల శివ, బిజెపి మండల శాఖ అధ్యక్షుడు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పిఆర్‌టియు తరపున పోటీచేస్తున్న గాదె శ్రీనివాసులునాయుడు మద్దతుదారులు మండల శాఖ అధ్యక్షులు భద్రరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, సమన్వయకర్త సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**పాయకరావుపేట :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ

ఎన్నికలకు సంబంధించి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు ఓట్లు విషయంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ఆరా తీశారు. పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో కూటమి పార్టీల నాయకులతో మంత్రి అనిత చర్చలు జరిపారు. 170 ఓట్లలో రఘు వర్మకు పడే ఓట్ల గురించి నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులతో చర్చించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, కంకిపాటి వెంకటేశ్వరరావు, చిక్కాల శ్రీను, పల్లా విలియం కేరి, మల్లపురెడ్డి రమాకుమారి, పల్లి దుర్గారావు, నారపురెడ్డి పద్మావతి, ఆచంట దొర, వేములపూడి అప్పారావు, రాజాన ఆది, దువ్వ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకరి ఓటు మరొకరు వేశారు**

**పాయకరావుపేట :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒకరి ఓటు మరొకరు వేశారు. గతంలో పాయకరావుపేటలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేసిన మట్ట గణేష్ సీరియల్ నెంబర్ 149 ఓటును, మట్ల గణేష్ అనే మరో ఉపాధ్యాయుడు పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేశారు. అసలు ఓటు హక్కుదారుడు మట్ట గణేష్ ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్ళగా ఆయన ఓటు వేసినట్లు ఎన్నికల సిబ్బంది తెలిపారు. తాను ఓటు వేయలేదన్న విషయాన్ని ఎన్నికల అధికారి సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లగా మట్ట గణేష్ చేత టెండర్ ఓటు వేయించారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 170 ఓట్లకు గాను 162 ఓట్లు పోలయ్యాయి.

**సబ్బవరం :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్.ఎల్.సి ఎన్నికలు సందర్భంగా సబ్బవరం మండలం లో 98.93 శాతం ఓట్లు పోలింగ్ అయినట్లు ఎన్నికల సిబ్బంది తెలిపారు. మండలంలోని 94 ఉపాధ్యాయులు ఉండగా 93 ఓట్లు పోలయినట్లు ఎన్నికల సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఏపీ కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవెర్స్ ఫెడరేషన్ చైర్మన్, పెందుర్తి టీడీపీ ఇంచార్జి, గండి బాబ్జి గురువారం సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్.ఎల్.సి కూటమి అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు మద్దతుగా కూటమి నేతలు ఏర్పాటు చేసిన శిభిరాలను సందర్శించారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో తమ ఎం.ఎల్.సి అభ్యర్థులు నూటికి నూరుశాతం విజయం తథ్యం అన్నారు. సబ్బవరం మండలంలో 94 ఓట్లు ఉండగా 93 ఓట్లు పోలయినట్లు తెలిపారు. ఉత్తరాంధ్రలో మిగతా నియోజక వర్గాల్లో కంటే పెందుర్తి నియోజకవర్గంలో ఓట్లు అధికంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా కూటమి నేతలు చేసిన కృషి అభినందనీయం అని కూటమి నేతలను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు పంచకర్ల వెంకటేశ్వరరావు,కూటమి నేతలు బలిరెడ్డి అప్పారావు, సాలాపు వెంకటేశ్వరరావు, ఇందల వెంకట రమణ, మిడతాడ మహాలక్ష్మి నాయుడు, కర్రీ కనకరాజు, గండి వంశీ, గండి ముత్యాలనాయుడు, బొండా సత్యారావు, బర్నికాన సాయినాదరావు, మొల్లి ముత్యాలనాయుడు, రొంగలి దేవుడు బాబు, పల్లా తాతారావు, కోరాడ శ్రీనివాసరావు, బంతికోళ్ల పద్మ, బోకం స్వామినాయుడు, కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**మాకవరపాలెం :** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి శాసనమండలికి పోటీ చేస్తున్న ఏపిటిఎఫ్ మరియు ఇతర అధ్యాపక ఉపాధ్యాయ సంఘాలు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పాకలపాటి రవివర్మకు మద్దతుగా మాకవరపాలెం శిబిరంలో పాల్గొన్న మాకవరపాలెం టీడీపీ మండల పార్టీ నాయకులు అంతా మద్దతుగా నిలిచారు. ఈ నేపథ్యంలో చైతన్య థియేటర్ సమీపంలో నిర్వహించిన సమావేశం శిబిరంలో వాళ్ళంతా పాల్గొన్నారు మండల వ్యాప్తంగా 53 ఓట్లు ఉండగా 100% ఓట్లు పోలింగ్ జరిగింది. తహసీల్దార్ రామారావు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు ఎస్ఐ దామోదర్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఆర్ వై పాత్రుడు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రాము నాయుడు మాజీ జడ్పీటీసీ శేషుకుమార్, బీమబోయినపాలెం సర్పంచ్ నందకిశోర్, టిడిపి మండల ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి చిరంజీవి, మండల టీడీపీ యూత్ అధ్యక్షులు పాశపు సురేష్,చిరంజీవి రాజు, జి కోడూరు సాగునీటి సంఘం చైర్మన్ ఆర్ ఎస్ కళ్యాణ చక్రవర్తి, జెడ్.గంగవరం సర్పంచ్ వెంకటరమణ, జంగాలపల్లి మాజీ సర్పంచ్ సింగంపల్లి రమణ, మాకవరపాలెం ఉప సర్పంచ్ లాలం రాము,మాకవరపాలెం గ్రామ ఐటిడిపి అధ్యక్షుడు పైల విక్రమ్ కుమార్,కొండల అగ్రహారం మాజీ ఎంపీటీసీ శంకర్రావు, మాకవరపాలెం టిడిపి నాయకులు, రుత్తల నాని, చింతకాయల రమణ, మాకవరపాలెం మండల ఏపీటీఎఫ్ యూనియన్ అధ్యక్షులు ,ఎస్ ఎస్ ఆర్ మూర్తి, ప్రధాన కార్యదర్శి మల్లేష్ లింగం, గౌరవ అధ్యక్షులు రాజుగారు, స్టేట్ కౌన్సిలర్ ఆర్ వి దొర, పి వెంకటరమణ, యూనియన్ నాయకులు సత్యారావు, పి.ఆదినారాయణ, లక్ష్మి రాజు, రామ్మోహన్, పైల లత్సా పాత్రుడు,వి ఎస్ ఎన్ నాయుడు,

రంగరాజు, శేషుమాష్టారు, రామ్మోహన్, జయలక్ష్మి, బి పద్మావతి, గంగరాజు, రమేష్, ఏపీటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**కే.కోటపాడు :** మండల కేంద్రం కే కోటపాడులో ఏర్పాటు

చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం ఎనిమిది గంటలకే పోలింగ్ సిబ్బంది ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నా పదిగంటల నుండి ఉపాధ్యాయులు ఎక్కువగా కేంద్రానికి చేరుకున్నారు. మండలంలో 107 ఓటర్లు ఉండగా సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి 102 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో 69 పురుషులు 33 మంది మహిళా ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఎన్నికల అధికారి తెలిపారు.

**కోటవురట్ల :** కోటవురట్లలో 96% పోలింగ్ నమోదు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి గురువారం జరిగిన ఎన్నికల్లో కోటవురట్ల మండలంలో 96% పోలింగ్ నమోదయింది. ప్రభుత్వ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన 98 నంబర్ గల పోలింగ్ స్టేషన్లో 81 మంది ఉపాధ్యాయులు ఓటు హక్కు కలిగి ఉన్నారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఏపీటీఎఫ్, పి ఆర్ టి యు ఉపాధ్యాయ యూనియన్ నాయకులు పటాపోటిగా శిబిరాలు ఏర్పాటు చేశారు ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ లో 78 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకున్నారు. ఏపీటీఎఫ్ ఇతర ఉపాధ్యాయ యూనియన్ నాయకులు బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మకు కూటమి నేతలు లాలం కాశీ నాయుడు జానకి శ్రీనివాసరావు జనార్ధన్ పివి సూర్యారవు తెదేపా జనసేన నాయకులు తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. పోలింగ్ ప్రారంభం నుండి ముగింపు వరకు ఉపాధ్యాయులను కలిసి కూటమి అభ్యర్థి రఘువర్మకు మద్దతు తెలపాలని కోరారు. కూటమి నేతలు, ఏపీటీఎఫ్ యూనియన్ నాయకులు కలిసి ఏర్పాటు చేసిన శిబిరంలో మాజీ ఎమ్మెల్సీ వైసీపీ సీనియర్ నాయకులు డివి సూర్యనారాయణ రాజు పాల్గొని కూటమి అభ్యర్థికి మద్దతు తెలపడంతో అటు ఉపాధ్యాయ వర్గాలలో ఇటు కూటమి, వైసిపి వర్గాల్లో ప్రధానంగా చర్చనీయాంశమైనది.

అదేవిధంగా నియోజకవర్గానికి కోటవుటలో ఏర్పాటుచేసిన 98 పోలింగ్ బూత్ లో జిల్లా డిప్యూటీ డిఇఒ పెన్నాడ అప్పారావు

తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

**నక్కపల్లి :** మండలంలో గురువారం జరిగిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఈ మేరకు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్ స్టేషన్ 101 లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలలో 52 ఓట్లు సంబంధించి పురుషులు 33 మంది మహిళల 18 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నరసింహమూర్తి ఎన్నికల సరళి ని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్టేషన్ వద్ద ముందస్తు చర్యల్లో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. సీఐ కుమారస్వామి ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

**వి.మాడుగుల :** మాడుగుల మండలంలో 53 మంది

ఉపాధ్యాయులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. మాడుగుల జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం ఉదయం వర్మ మాస్టర్, కోటి మాస్టారు, కామరాజు మాస్టారు తొలి ఓటును వినియోగించు కున్నారు. మాడుగుల నియోజకవర్గ పరిధిలో మాడుగుల 55, చీడికాడ 46, కే.కోటపాడు 108, దేవరాపల్లి 61 మొత్తం 270 మంది ఉపాధ్యాయులు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటు హక్కును నియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. పురుషులు 186, స్త్రీలు 84మంది మంది ఓటును వినియోగించు కుంటున్నారు. మాడుగుల తహశీల్దార్ కే.రమాదేవి పర్యవేక్షణ చేశారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు జరిగిన పోలింగ్‌లో ఇటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా 144సెక్షన్ అమలు చేశారు.

## శ్రీముసలితల్లి అమ్మవారికి పావు తులం బంగారం విరాళం

**విశాలాంధ్ర-మునగపాక** : మండలంలో అరబుపాలెం గ్రామంలో ప్రసిద్ధి చెందిన శ్రీముసలి తల్లి అమ్మవారికి అనకాపల్లి వాస్తవ్యులు శ్రీనూకంబిక జ్యూస్ పాయింట్ బొడ్డేడ శ్రీను,బాల జయంతి దంపతులు పావు తులం బంగారం విరాళంగా గురువారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొయిలాడ మోహన్ గంగాధర్,కార్యదర్శి శరగడం లక్ష్మణరావు,బొడ్డేడ బుజ్జి, ఆడారి మహేష్,కాండ్రేగుల మధు, తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్ల పందెం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేత

**విశాలాంధ్ర-సబ్బవరం** : మండలంలోని మొగలిపురం శివారు శ్రీ వీరాంజనేయ స్వామి తీర్థం సందర్భంగా బుధవారం సాయంత్రం నిర్వహించిన జిల్లాస్థాయి ఎడ్ల పందెములు పోటీలలో ప్రథమ విజేతగా నక్కపల్లి సోమలమ్మ తల్లి నిలిచి ప్రథమ బహుమతి పొందినట్లు వైసిపి నాయకుడు గండి రవికుమార్ తెలిపారు. ద్వితీయ స్థానంలో అతనగిరి పరవాడ నాయుడు ,తృతీయ స్థానంలో నరసయ్య పేట ముమ్మన కనకరాజు నాలుగో స్థానంలో నక్కవానిపాలెం శ్రీ పైడితల్లమ్మ ,ఐదు వో స్థానంలో శ్రీజాపురం శ్రీ ఆంజనేయ, ఆరవ స్థానంలో నరసాపురం నరసంగి యాదవ్ చెందిన ఎడ్లు నిలిచాయి. పెందుర్తి నియోజవర్గం వైసిపి నాయకులు గండి రవికుమార్ ,మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు ముఖ్య అతిథిలగా విచ్చేసి వారి చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి 15 వేలు, ద్వితీయ బహుమతి 12 వేలు, తృతీయ బహుమతి 8వేలు, నాలుగవ బహుమతి 6వేలు, 5వ బహుమతి 4వేలు, ఆరు వ బహుమతి 2 వేలు నగదు బహుమతులు అందజేశారు. అలాగే స్పెషల్ బహుమతులు వెయ్యి రూపాయలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరాంజనేయ యూత్ సభ్యులు ,గ్రామ పెద్దలు తడితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విగ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం వినాయకుని ప్రతిష్టాపన

**విశాలాంధ్ర-మునగపాక** : మండలంలో అరబుపాలెం గ్రామంలో శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం వినాయకుని ప్రతిష్టాపన దినోత్సవ కార్యక్రమం గురువారం బాలవీరుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విఘ్నేశ్వరుడికి వెండితో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలోని మహిళలు,పెద్దలు విగ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం ఆధ్వర్యంలో పెంటకోట రామ్మూర్తి కుమారులు వితరణతో 3000 మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ విఘ్నేశ్వర బాలవీరుల సేవా సంఘం సభ్యులు ఆడారి యోగేశ్వరరావు,పోలిమేర సంగమేశ్వరరావు,ఎంపిటిసి సభ్యులు బొడ్డేడ బుజ్జి,గ్రామ ఉపసర్పంచ్ దొడ్డి బుజ్జి,మాజీ పాల సంఘం అధ్యక్షులు కోయిలా చిన్న ఎర్రయ్య నాయుడు,ఆడారి మహేష్,బొడ్డేడ గంగాధరావు,బొడ్డేడ ఆదినారాయణ,బొడ్డేడ సూరీ అప్పారావు,బొడ్డేడ మోహన్ శ్రీనివాసరావు,బొడ్డేడ రమేష్, కొయ్యలాడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్** : ప్రపంచ ఎన్జీవో దినోత్సవం సందర్భంగా, మదర్ తెరిసా సేవా సంఘం & బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షులు-త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, పట్టణంలో అయ్యన్నపేట జంక్షన్‌లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం, అయ్యన్నపేట జంక్షన్‌లో ఉన్న ఎస్కే డిగ్రీ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విజయనగరం ఆర్టీవో ఆఫీస్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె. రవిశంకర్ ప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్క యువతి యువకులు, ఆరోగ్యంగా ఉన్నవాళ్లు రక్తదానం చేయవచ్చని, అలాగే 18 సంవత్సరాలు నిండి డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటున్న ప్రతి ఒక్క యువతి, యువకులు రోడ్డు భద్రత నియమాలు ఖచ్చితంగా పాటిస్తూ, హెల్మెట్ ధరిస్తూ, వెహికల్స్ అనేవి క్రమ పద్ధతిలో జాగ్రత్తగా నడపాలని విద్యార్థులకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ని సేవా సంఘం తరఫున, సన్మానించడం జరిగింది. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ వారి సౌజన్యంతో, ఈ రక్తదాస శిబిరానికి మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ తల్లిదండ్రులు, ఎస్కే డిగ్రీ కాలేజ్ విద్యార్థులు స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మదర్ థెరీసా సేవా సంఘం గౌరవ అధ్యక్షులు- త్యాడ వేణుగోపాలం, ఎస్కే డిగ్రీ కాలేజ్ ఎన్.సి.సి ఆఫీసర్- సన్యాసి నాయుడు ఇప్పలవలస గోపి, కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయునిలు శ్రావణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మపాలెం తీరానికి పోటెత్తిన భక్తులు

**విశాలాంధ్ర-పరవాడ** : ముత్యాలమ్మపాలెం తీరం భక్తులతో గురువారం పోటెత్తింది. శివరాత్రి జాగరణ అనంతరం సముద్రస్నానం చేసేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో సముద్ర తీరప్రాంతమంతా భక్తులతో కోలాహాలంగా మారింది. చిన్న, పెద్ద అన్న తారతమ్యం లేకుండా అంతా కలిసి భక్తి శ్రద్ధలతో పుణ్యస్నానం ఆచరించారు. అనంతరం తీరంలోని పరమశివుని విగ్రహానికి అభిషేక పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీకారణంగా ముత్యాలమ్మపాలెం కూడలి నుంచి తీరానికి వెళ్ళే రహదారి పూర్తిగా కిక్కిరిసింది. దీంతో రాకపోకలు సాగించే వారంతా కాస్త ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ట్రాఫిక్ చిక్కుకుని నానా అవస్థలు పడ్డారు. కాగా మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు, నాయకులు పైల శ్రీనివాసరావు, కోన రామారావు, బొంది అచ్చిబాబు, తదితరులు శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదం స్వీకరించారు.

**భక్తులకు సౌకర్యాలు నిల్...** తీరంలో సరైన వసతి సౌకర్యాలు లేక భక్తులు పడరాని పాట్లు పడాల్సి వచ్చింది. ముఖ్యంగా మహిళా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సరైన సదుపాయాలు ఏర్పాటు చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మునుపెన్నడూ లేని విధంగా ఈ శివరాత్రి జాగరణ స్నానానికి అధిక సంఖ్యలో భక్తులు ఇక్కడకు తరలిరావడం విశేషం. అలాగే ఈ రూట్లో తిరిగే ఆర్టీసీ బస్లను అప్పికొండ తదిర ప్రాంతాలకు తరలించడంతో భక్తులకు ప్రయాణ కష్టాలు అధికమయ్యాయి. దూరప్రాంతాల నుంచి వచ్చే భక్తులంతా ఆటోలనే ఆశ్రయించవలసి వచ్చింది. మరికొందరైతే ఒక్కో ద్విచక్ర వాహనంపై నలుగురైదుగురు చొప్పున ప్రమాదకరమైన రీతిలో రాకపోకలు సాగించారు. అక్కడక్కడా పలు ప్రమాదాలు చోటు చేసుకోవడమే కాకుండా దారి పొడవునా ఎక్కడి క్కడే గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు అష్టకష్టాలు పడ్డారు.

## క్యాన్సర్ నివారణకు భారీ ఎత్తున వ్యాక్సినేషన్

**- శాంతి స్థూపాల ఏర్పాటుకు నిర్ణయం**

**- రోటరీ డిస్టిక్ గవర్నర్ మళ్ల వెంకటేశ్వరరావు**

**విశాలాంధ్ర-అనకాపల్లి** : ప్రపంచ శాంతి నిర్వహణలో భాగంగా ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున శాంతి స్తూపాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లురోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ మళ్ల వెంకటేశ్వరరావు అన్నారు.. న్యూ కాలనీలో గలరోటరీ క్లబ్లోగురువారం ఏర్పాటు చేసిస విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ అనేక సేవలను అందిస్తుందన్నారు. అందులో భాగంగా ప్రధానంగా ఏడు అంశాలపై మరింత లోతుగా పనిచేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణకు వ్యాక్సి నేషన్ పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు చెప్పారు. తల్లిపాల నిధి పలుచోట్ల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు త్వరలో కేజీహెచ్ లో కూడా ఈ నిధి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు .ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు. మహిళలు చదువుకునేందుకు ప్రోత్సాహం అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. వాటర్ ప్లాంట్ల నిర్వహణ ద్వారా మంచినీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు .ప్రభుత్వం అనుమతిస్తే స్మశానానికి తీసుకెళ్లకుండా ఇంటి వద్ద దహనం చేసే మొబైల్ దహన వాటికను అనకాపల్లిలో ప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. .ఇప్పటికే 19 మిషన్లు 15 లక్షల రూపాయలు చొప్పున కొనుగోలు చేయడం జరిగిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా పోలియో నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఆఫ్ఘనిస్తాన్ పాకిస్తాన్ తప్ప మిగిలిన దేశాల్లో రోటరీ పోలియో నిర్మూలన సేవలను చేపట్టినట్లు తెలిపారు. భారతదేశంలో 100% విజయవంతమయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి రోటరీ అధ్యక్షులు నడిపల్లి రాజేష్ కార్యదర్శి అనిల్ బుద్ధ రమణజి కాండ్రేగుల మురళీకృష్ణ బుద్ధ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రశాంతంగా ఎమ్మెల్సీ పోలింగ్

**విశాలాంధ్ర-విజయనగరం టౌన్** : జిల్లాలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా ముగిసినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుశాఖ చేపట్టిన భద్రత ఏర్పాట్లతో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక సజావుగా, ప్రశాంతయుతంగా, పారదర్శకంగా ముగిసిందని తెలిపారు. జిల్లాలో 27 మండల కేంద్రాల్లో ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ విజయనగరం పట్టణంలోని సంగీత కళాశాల వద్ద ఏర్పాటు చేసిన మూడు పోలింగు కేంద్రాలను, నెల్లిమర్ల జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు. పోలింగు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లును అధికారులను, పోలింగు సరళిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగు కేంద్రాలకు 200మీటర్లు పరిధిలో రాజకీయ పార్టీలు, వారి మద్దతుదారులు ఎటువంటి టెంటులు, స్టాల్స్ ఏర్పాటు చేయకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. మద్దతుదారులు ఓటర్లను ప్రలోభ పెట్టకుండా చూడాలని, ఓటర్లకు ఇచ్చే స్లిప్స్ పై పార్టీలకు సంబంధించిన ఎటువంటి రంగులు, గుర్తులు, చిహ్నాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యే పరిస్థితులు ఎదురైనట్లయితే వెంటనే సమాచారాన్ని స్ట్రైకింగు ఫోర్సులు, క్విక్ రియాక్షన్ టీంలకు అందించాలన్నారు. పోలింగు ముగిసిన తరువాత బ్యాలట్ బాక్సులను విశాఖపట్నంలోని రిసెప్షన్ సెంటర్లుకు ఆర్మ్ డ్ రిజర్వు పోలీసుల సహకారంతో తరలించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, వన్ టౌన్ సిఐ ఎస్.శ్రీనివాస్, ట్రాఫిక్ సిఐ సూరినాయుడు, భోగాపురం ఎస్ఐ పి.పాపారావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**విశాలాంధ్ర-యస్.రాయవరం** : మండలంలో గుడివాడ పంచాయతీ కొత్త పోలవరం గ్రామంలోని ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. మండల టిడిపి మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు ఎస్. వెంకట్రాజు ఆధ్వర్యంలో హైమా నేత్రాలయ సంబంధించి హైమా హెల్పింగ్ హాండ్స్ సహకారంతో కంటి పరీక్షలు చేశారు. అనంతరము పలువురికి ఉచితంగా కళ్ళు అద్దాలు అందించగా కొందరికి ఆపరేషన్ కు సిఫార్స్ చేశారు.

## చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం

**విశాలాంధ్ర-యస్.రాయవరం**: మండలంలో గెడ్డపాలెం గ్రామంలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకం నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని బుధవారం రాత్రి అభిషేకాలతో పాటు రుద్రాభిషేకాలు నిర్వహించడంతో చుట్టుపక్కల గ్రామాల శివ భక్తులు వచ్చి పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు అయితే విధులు నిర్వహించరా?

**విశాలాంధ్ర-మునగపాక**:ప్రజల అవసరార్థం వారి పనులను నెరవేర్చుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు తరచూ వస్తుంటారు.మండల రైతుల అవసరాలు తీర్చే అగ్రికల్చర్ ఆఫీస్ మధ్యాహ్నం 12 గంటలకు మూసివేసి ఉండడంతో పలువురు రైతులు వాపోయారు.గురువారం ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతుండగా కొంతమంది ప్రభుత్వ కార్యాలయ సిబ్బందిని ఎన్నికల విధులు నిర్వహించేందుకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇచ్చారు.అయితే మండల రైతుల అవసరాలు తీర్చే అగ్రికల్చర్ ఆఫీస్ తెరవకుండా మూసివేసి ఉండడం ఏంటని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఉన్నత అధికారులు స్పందించి కార్యాలయం మూసివేతకు కారణమేంటని చెప్పవలసిన పరిస్థితి.

## ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి తీర్ధ మహోత్సవం

**- ఉర్రూతలూగించిన ఎడ్ల పరుగుల ప్రదర్శన**

**- అలరించిన మహిళా కోలాటం**

**విశాలాంధ్ర-వేపాడ** : మండలంలోని వావిలపాడు పంచాయతీ శివారు సంజీవ మెట్ట గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈతీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా స్వామివారికి ఉదయం నుండి ధూప దీప నైవేద్యాలతో ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుండి నిర్వహించిన ఎడ్ల పరుగుల ప్రదర్శన చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.ఈ ఎడ్ల పరుగుల ప్రదర్శనలో శ్రీ పరదేశమాంబ వావిలపాడు వారికి మొదటి బహుమతి, గండి వెంకట్రావు వావిలపాడు వారికి రెండవ బహుమతి, శ్రీ పైడితల్లమ్మ తల్లి లెక్కల వానిపాలెం వారికి మూడవ బహుమతి,నాల్గువ బహుమతి రాజేష్ చుక్కపల్లి వారు కైవసం చేసుకున్నారు. అనంతరం సాయంత్రం 5గంటల నుండి ఏర్పాటుచేసిన మహిళ కోలాటం ప్రేక్షకులను అలరించింది. రాత్రి 8 గంటల నుండి ప్రారంభమైన బుర్రకథ కదు రమ్యముగా జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గండి పాత్రనాయుడు, గండి శ్రీరామమూర్తి (మాస్టారు), సిరపరపు వెంకట్రావు, ఏ.రవికుమార్, టిడిపి నాయకులు గోగాడ జగన్నాథం నాయుడు, గుంటపల్లి దేవుడునాయుడు, బోజంకి మహేష్, వైసీపీ నాయకులు కండిపల్లి పెదనాయుడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పుణ్యగిరి భక్తుల సేవలో స్వచ్ఛంద సంస్థలు, సేవ సంఘాలు

**విశాలాంధ్ర-శృంగవరపుకోట** : పుణ్యగిరి శ్రీ ఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయానికి ఆలయానికి వచ్చే భక్తులు స్వచ్ఛంద సంస్థలతో పాటు సంఘాలు, ప్రభుత్వ విభాగాలు అనేక సేవలందించాయి. పట్టణంలోని పుణ్యగిరికి వెళ్లే రహదారి లో వచ్చిన భక్తులకు యాత్రికులకు మజ్జిగ, పులిహోర, మంచినీటి ప్యాకెట్లను అందించారు. పట్టణములోని తహసిల్దార్ కార్యాలయం, రామన్ స్కూల్, వాసవి క్లబ్, రవితేజ స్కూల్, రైల్వే ఉద్యోగులు, దేవి కమిటీ, వాకర్స్ క్లబ్, నాయి బ్రాహ్మణ సంఘం, మార్కండేయ పద్మశాలీల సంఘం, ఎలక్ట్రీషియన్లు పలు సేవలో స్వచ్ఛంద సంస్థలు, సేవ సంఘాలు, అయ్యప్ప ఆలయ ఆధ్వర్యంలో అన్నదానం మరి కొంతమంది తమ తల్లిదండ్రులు, పెద్దల జ్ఞాపకార్థం కూడా భక్తులకు అన్న పానీయాలను అందజేశారు.